**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),**
కమిషనర్ కార్యాలయము,
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్,
తుళ్లూరు మండలం,
అమరావతి- 522237.

**ప్రచురణార్థము**
**తేదీ:** 04.05.2026

**ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" నిర్వహణ**

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో సోమవారం "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. రిటర్నబుల్ ప్లాట్ల రీ ఎలాట్మెంట్, ల్యాండ్ పూలింగ్ తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను కమిషనర్ వి.విజయరామరాజు IAS, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ IAS, కొల్లాబత్తుల కార్తీక్ IAS గార్లకు అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. రైతులు, స్థానికుల సౌకర్యార్థం CRDA ప్రధాన కార్యాలయంలో సిటిజన్  గ్రీవెన్స్ సెంటర్(సీజీసీ) వద్ద ప్రతి రోజూ పనివేళలలో CRDA సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని..ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చన్నారు. అలాగే ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలో APCRDA ప్రధాన కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" జరుగుతుందన్నారు. నేడు నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 53 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

గ్రీవెన్స్ డేలో డిప్యూటీ కలెక్టర్ & APCRDA గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగ రామకృష్ణన్, అడిషనల్ డైరెక్టర్(లీగల్) ఎం.వెంకటేశ్వరరావు, డైరెక్టర్- ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) ఎన్. వసంతరాయుడు, ప్లానింగ్ విభాగ  డైరెక్టర్ బి. సురేష్ కుమార్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్ వి.సునీత, HR విభాగ డైరెక్టర్ బి.మల్లిఖార్జున రెడ్డి, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, కమ్యూనికేషన్స్ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, IT విభాగ అడిషనల్ డైరెక్టర్ కుశ్వంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, బి. సాయి శ్రీనివాస నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డిఏ.**

**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Commissioner's Office, 5th Floor,
Rayapudi Post, Thullur Mandal,
Amaravati – 522237.

**Press Release**
**Date:** 04.05.2026

**"Grievance Day" Conducted at APCRDA Office**

A "Grievance Day" was conducted on Monday at the APCRDA Head Office in Rayapudi to address the concerns of farmers and agricultural labourers in the Capital City Amaravati. Several residents of the capital region submitted their petitions regarding issues such as re-allotment of returnable plots, land pooling, and other related matters to Commissioner Shri V. Vijayaramaraju, IAS, Additional Commissioner Shri A. Bhargava Teja, IAS, and Shri Kollabathula Karthik, IAS.

The officials assured that the grievances submitted by the petitioners would be resolved at the earliest. For the convenience of farmers and local residents, APCRDA officials stated that petitions are being received every working day during office hours at the Citizen Grievance Centre (CGC) in the CRDA Head Office. They encouraged citizens to make use of this facility. It was also informed that "Grievance Day" is conducted every Monday from 10:00 AM to 1:00 PM at the APCRDA Head Office in Rayapudi. A total of 53 grievances were received during today's session.

Deputy Collector and APCRDA Grievance Redressal Management (GRM) Nodal Officer Smt. P. Jayashree, Deputy Director (Survey) Shri G. Panduranga Ramakrishnan, Additional Director (Legal) Shri M. Venkateswara Rao, Director – Lands (Capital City) Shri N. Vasantharayudu, Director (Planning) Shri B. Suresh Kumar, Director (Development Promotion) Smt. V. Sunitha, Director (HR) Shri B. Mallikharjuna Reddy, Joint Director (Estates) Shri Zubin Roy, Joint Director (Communications) Shri G. Ramaraju, Additional Director (IT) Shri Kushwanth, Special Deputy Collectors Smt. K.S. Bhagya Rekha, Smt. P. Padmavathi, Shri B. Sai Srinivasa Naik, and other officials participated in the programme.

**Commissioner's Office,**
**APCRDA.**

సాక్షి

# సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

**సీఆర్డీఏ గ్రీవెన్స్ డేలో కమిషనర్, అడిషనల్ కమిషనర్లు**

తాడికొండ: రాజధానిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 53 విజ్ఞాపనలు అందాయని సీఆర్డీఏ అధికారులు తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్మెంట్, ల్యాండ్ పూలింగ్ తదితర సమస్యలపై రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను కమిషనర్ వి.విజయ రామరాజు, అడిషనల్ కమిషనర్లు ఎ.భార్గవతేజ, కొల్లాబత్తుల కార్తీక్‌లకు అందజేశారు. అర్జీదారులు అందించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని వారు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. రైతులు, స్థానికుల సౌకర్యార్థం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సిటిజన్ గ్రీవెన్స్ సెంటర్(సీజీసీ) వద్ద రోజూ పనివేళలలో కూడా తమ సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలో ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, ఏపీ సీఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిణి పి.జయశ్రీ, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగ రామకృష్ణన్, అడిషనల్ డైరెక్టర్(లీగల్) ఎం.వెంకటేశ్వరరావు, డైరెక్టర్–ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) ఎన్.వసంత రాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్‌కుమార్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్ వి.సునీత, హెచ్‌ఆర్ విభాగ డైరెక్టర్ బి.మల్లిఖార్జున రెడ్డి, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, కమ్యూనికేషన్స్ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, ఐటీ విభాగ అడిషనల్ డైరెక్టర్ కుశ్వంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కేఎస్ భాగ్యరేఖ, పి.పద్మావతి, బి.సాయి శ్రీనివాస నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్డీఏ అధికారులు

05/05/2026 | Mangalagiri | Page : 11
Source : https://epaper.sakshi.com/